# భిక్షుకోపనిషత్తు

– బ్రహ్మశ్రీ కపిలవాయి రైవత

**ఉపోద్ఘాతము :**

మోక్షార్థులగు భిక్షక సన్యాస యోగులు నాలుగు కుటీచక, బహూదక, హంస, పరమహంస అని విధములుగా చెప్పబడుచున్నారు.

1. కుటీచక మోక్షార్థ భిక్షక యోగులకు దృష్టాంతంగా ఉన్నవారు గౌతమ, భరద్వాజ, యాజ్ఞవల్క్య, మొదలైన మహర్షులు. వీరు ఎనిమిది ముద్దలు భుజించువారై యోగమార్గములో ఉండి 'మోక్షముము' మాత్రమే ప్రార్థించువారు.

2. బహూదకులు త్రిదండము, కమండలువు, శిఖ, యజ్ఞోపవీతము, కాషాయ వస్త్రములు ధరించినవారై, బ్రహ్మర్షి గృహములందు భిక్షాచరణముచేస్తూ, మద్య-మాంసములను వర్జించి, 8 ముద్దలను తినుచూ యోగమార్గములో మోక్షమును కోరుకొనువారై ఉంటున్నారు.

3. హంసయోగులు చాంద్రాయణమును ఆచరించువారు. ఒక గ్రామములో ఒక రాత్రి మించి ఉండరు. ఒక నగరములో ఐదు రాత్రులు, ఒక క్షేత్రములో ఏడు రాత్రులు మాత్రమే నివసిస్తారు. గోమూత్రము, గోమయము ఆహారముగా కలవారై, చాంద్రాయణవ్రత పరాయణులై వీరు 'యోగమార్గము'లో మోక్షమును పొందగోరుచుంటారు.

4. పరమ హంస భిక్షక యోగులకు దృష్టాంతము సంవర్తకుడు, అరుణి, శ్వేతకేతు, జడభరతుడు, దత్తాత్రేయుడు, శుకుడు, వామదేవుడు, హారీతకుడు మొదలైనవారు. వీరు 8 ముద్దలను గ్రహిస్తూ యోగమార్గములో మోక్షమును కోరుకొంటూ

ఉంటారు. చెట్టుకింద, శూన్య గృహములలో, శ్మశానంలో, నదులు, తటములు, ఇసుక తిన్నెలు, కొండగుహలు, అగ్ని హోత్రశాల వంటి ప్రదేశాల్లో ఉంటారు. వస్త్రములను ధరించియో, ధరించకయో ఉంటారు. వీరు ధర్మ-అధర్మములు, లాభ-అలాభములు, శుద్ధ-అశుద్ధములు-అను ద్వైతములకు అతీతులై ఉంటారు. సర్వ వర్ణములవారి నుండి భిక్షను గ్రహిస్తూ, సర్వత్రా ఆత్మతత్త్వమునే దర్శించువారై ఉంటారు. దేహములో ప్రాణములను నిలిపి ఉంచటానికి మాత్రమే భిక్షాటనము ఆచరిస్తూ ఉంటారు. బ్రహ్మదర్శన మార్గములో శుద్ధ సంపన్నులై, పరమహంస-ఆచార పరాయణులై, సన్న్యాసముచే దేహత్యాగము చేయుదురు.

స్వస్తి

# భిక్షుకోపనిషత్

శ్లో. భిక్షూణాం పటలం యత్ర విశ్రాంతిమగమత్సదా ।
తత్త్రైపదం బ్రహ్మతత్త్వం బ్రహ్మమాత్రం కరోతు మామ్ ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదమ్ పూర్ణాత్ పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ భిక్షుకోపనిషత్ ప్రారంభః**

ఓం అథ భిక్షూణాం మోక్షార్థినామ్
కుటీచకబహూదకహంసపరమహంసాశ్చేతి చత్వారః ।
కుటీచకా నామ గౌతమభరద్వాజయాజ్ఞవల్క్యవసిష్ఠ
ప్రభృతయోఽష్టౌ గ్రాసాంశ్చరంతో
యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే ।
అథ బహూదకా నామ త్రిదండకమండలుశిఖా
యజ్ఞోపవీతకాషాయవస్త్రధారిణో
బ్రహ్మర్షిగృహే మధుమాంసం వర్జయిత్వాష్టౌ
గ్రాసాన్భైక్షాచరణం కృత్వా
యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే ।
అథ హంసా నామ గ్రామ ఏకరాత్రం నగరే పంచరాత్రమ్
క్షేత్రే సప్తరాత్రం తదుపరి న వసేయుః ।
గోమూత్రగోమయాహారిణో నిత్యం చాంద్రాయణపరాయణా
యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే ।

అథ పరమహంసా నామ సంవర్తకారుణిశ్వేతకేతుజడభరత
దత్తాత్రేయశుకవామదేవహారీతకప్రభృతయోఽష్టౌగ్రాసాంశ్చరంతో
యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే ।
వృక్షమూలే శూన్యగృహే శ్మశానవాసినో వా
సాంబరా వా దిగంబరా వా ।
న తేషాం ధర్మాధర్మౌ లాభాలాభౌ
శుద్ధాశుద్ధౌ ద్వైతవర్జితా సమలోష్టాశ్మకాంచనాః
సర్వవర్ణేషు భైక్షాచరణం కృత్వా సర్వత్రాత్మైవేతి పశ్యంతి ।
అథ జాతరూపధరా నిర్ద్వంద్వా నిష్పరిగ్రహాః
శుక్లధ్యానపరాయణా ఆత్మనిష్టాః ప్రాణసంధారణార్థే
యథోక్తకాలే భైక్షమాచరంతః శూన్యాగారదేవగృహ
తృణకూటవల్మీకవృక్షమూలకులాలశాలాగ్నిహోత్రశాలానదీపులిన
గిరికందరకుహరకోటరనిర్ఝరస్థండిలే తత్ర బ్రహ్మమార్గే
సమ్యక్సంపన్నాః శుద్ధమానసాః పరమహంసాచరణేన
సంన్యాసేన దేహత్యాగం కుర్వంతి తే పరమహంసా నామేతి ॥

**ఇత్యుపనిషత్**

ఓం పూర్ణమదః పూర్ణమిదమ్ పూర్ణాత్ పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి భిక్షుకోపనిషత్సమాప్తః**